# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 10 ఏప్రిల్, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : రాజధాని అమరావతి ప్రాంతం, కృష్ణా – గుంటూరు జిల్లాల పండ్లు, పూలు, కూరగాయల రైతులకు మార్కెట్ సౌకర్యం కల్పించుట గురించి...**

**ఆర్యా !**

రాజధాని అమరాతి ప్రాంతంలోని వివిధ గ్రామాల్లో సిపిఐ(యం) నేతలు, రైతు నాయకులు పర్యటించాము. రాజధాని, పరిసర ప్రాంత గ్రామాలు మరియు కృష్ణా – గుంటూరు జిల్లాల్లోని పలు గ్రామాల్లో వందలాది ఎకరాల్లో రైతులు పండ్లు (అరటి తదితరములు), పూలు (గులాబి, మల్లె, లిల్లి, బంతి), కూరగాయలు పండిస్తున్నారు. కరోనా, లాక్‌డౌన్ నేపథ్యంలో మార్కెట్‌లు మూతపడడం, రవాణా సౌకర్యం లేక అమ్ముకునే అవకాశం లేక రైతులు, కౌలురైతులు, వ్యవసాయ కూలీలు తీవ్రంగా నష్టపోయారు. పూలు, పండ్లు కోసినా కూలి కూడా గిట్టుబాటు కావడం లేదు. విజయవాడలోని హోల్‌సేల్ పూల మార్కెట్ పూర్తిగా మూతపడింది. రోడ్లపై కూడా అమ్ముకునే అవకాశం మున్సిపల్, పోలీసు అధికారులు ఇవ్వడం లేదు. ప్రకాశం బ్యారేజీపై రాకపోకలు పూర్తిగా నిలిపివేశారు. అరటి, తదితర పండ్లు సైకిళ్ళు, మోటార్ వాహనాలపై తిరిగి అమ్ముకోవడానికి పూర్తిస్థాయిలో అనుమతి ఇవ్వడం లేదు. పూలు అమ్ముడుపోక వృధాగా పారబోయవలసి వస్తోంది. అమ్ముకునే అవకాశం లేక పండ్లు, పూలు కోయడం లేదు. దీంతో పురుగు, చీడ పడుతుందనే భయాందోళనలు రైతుల్లో ఉన్నాయి. నిలవ ఉండే పంటలు కాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. కావున ప్రభుత్వం, అధికార యంత్రాంగం వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము.

**(1)** విజయవాడలోని హోల్‌సేల్ పూల మార్కెట్ పున:ప్రారంభించాలి. లేని ఎడల తాత్కాలిక మార్కెట్‌లు ఏర్పాటు చేసి రైతులకు పూలు అమ్ముకునే అవకాశం కల్పించాలి.

**(2)** పండ్లు, పూలు, కూరగాయలు ఇతర జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకునే అవకాశం కల్పించాలి.

**(3)** రైతులు, చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులివ్వాలి.

**(4)** ప్రకాశం బ్యారేజీపై రైతులు, చిరు వ్యాపారుల రాకపోకలకు అనుమతించాలి.

**(5)** ఆర్‌టిసి బస్సుల ద్వారా పండ్లు, కూరగాయలు అమ్ముకోవడానికి సంచార మార్కెట్‌లు ఏర్పాటు చేయాలి.

**(6)** రైతులపై మున్సిపల్, పోలీసుల వేధింపులు ఆపాలి.

**(7)** నష్టపోయిన రైతులు, కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వం తగు నష్టపరిహారం చెల్లించాలి.

**(8)** రైతుల పంటలు అమ్ముకోవడానికి ఆటంకాలు లేకుండా రవాణా సౌకర్యం కల్పించాలి.

అభివందనములతో...

**(సిహెచ్. బాబూరావు)**
రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు

**కాపీటు :**
**రాష్ట్ర వ్యవసాయ శాఖా మాత్యులు గారికి.**
**కృష్ణా జిల్లా కలెక్టర్ గారికి.**
**గుంటూరు జిల్లా కలెక్టర్ గారికి.**